

టిడిపిలో బీద మస్తాన్‌రావు చేరిక

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో మాజీ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, మోపిదేవి వెంకటరమణ టిడిపిలో చేశారు. చంద్రబాబు వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. మంత్రి నారాయణ, ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్యేలు ఇంటూరి నాగేశ్వర రావు, కాకర్ల సురేష్, కావ్య కృష్ణా రెడ్డి, టీడీపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు సమక్షంలో టిడిపిలో చేరిన బీద మస్తాన్‌రావు

'మన్నేరు'లో ఇసుకాసురులు..

నది... ఏరు... వాగు వంటి జల వనరులకు ఇసుకే ఆధారం...అట్టడుగున ఇసుక ఉంటేనే భూగర్భంలోకి నీరు ఇంకుతుంది.. భూగర్భంలో జల సంపద దండిగా ఉంటేనే నదులు ,ఏర్లు ,వాగుల పరివాహక ప్రాంతాల్లో సాగునీరు పుష్కలంగా లభిస్తుంది. బోర్లు ,బావులు నీటితో ఊటెత్తుతాయి.. పంటల సమృద్ధిగా పండుతాయి. అలాంటి నదుల్లో మన్నేరు ముఖ్యమైనది.. ఆ నదిలోని ఇసుకకే ఇప్పుడు పెనుముప్పు వచ్చింది.

- ◆యథేచ్ఛగా పొరుగు జిల్లాలకు ఇసుక తరలింపు
- ◆భూగర్భ జలాలకు పొంచి ఉన్న ముప్పు
- ◆సాగు.. తాగు నీటికి ఆ నది ముఖ్యం
- ◆ఉన్నతాధికారులు దృష్టిసారించాలంటున్న జనం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నియోజకవర్గానికి మన్నేరు చాలా ముఖ్యం. రాళ్లపాడు, వీరరాఘవ కోట, కరేడు వంటి సాగునీటి ప్రాజెక్టులు మన్నేరు మీదనే ఉన్నాయి. . మన్నేరు ప్రాజెక్ట్ కింద సుమారు 55 ఎకరాలు ఆయకట్టు ఉంది. 200 గ్రామాలు మంచినీటి కోసం మన్నేరుపై ఆధారపడు తున్నాయి. నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో ప్రవహిస్తున్న మన్నేరులో ఇసుక నిల్వలు పదేళ్ళక్రితమే దాదాపుగా హరించకపోయాయి. 2014 -2019 మధ్య టిడిపి పాలనా కాలంలో ఉలవపాడు మండలంలోని భీమవరం, ఆత్మకూరు, బద్దిపూడి, మన్నేటికోట వద్ద ఇసుకను ఇష్టానుసారముగా తొవ్వి అమ్ముకున్నారు. అందువల్లనే గనుల శాఖ అప్పుడు ఉలవపాడు మండలంలో ఇసుక తవ్వకాలకు ఎలాంటి రేవులను అనుమతించలేదు. గుడ్లూరు మండలంలోని దారకానిపాడులోనే ఇసుక రేవుకు అప్పడు అనుమతి ఉంది.అధికార పార్టీ నాయకులు ఇష్టానుసారం ఇసుక నిల్వలను తోవుకుంటున్నారు. కందుకూరు మండలంలోని పాలురు-

దొండపాడు, ఉలవపాడు మండలంలోని భీమవరం, ఆత్మకూరు, మన్నేటికోట పరిసరాలలో మన్నేరును ఇష్టారాజ్యంగా తొవ్వేస్తున్నారు. ఉలవపాడు మండలంలోని భీమవరం ,చినిగేవారిపాలెం నుంచి కందుకూరు మున్సిపాలిటీలోని చుట్టుగుంటకు చెందిన అధికార పార్టీ నాయకులు ఇసుకను ఒంగోలు ,మార్కాపురం వంటి ప్రాంతాలకు తరలిస్తున్నారు. రాతివేళలలో జెసిబి యంత్రాలతో ఇసుకను తోవ్వి టిప్పర్లతో ఒంగోలు ,మార్కాపురం పట్టణాలకు తరలిస్తున్నారు. ఇదేమిటని కొన్ని గ్రామాల టిడిపి కార్యకర్తలు ప్రశ్నిస్తే అమరావతి నిర్మాణం కోసం ఇసుకను తరలిస్తున్నామని నాయకులు చెబుతున్నారు. నారా లోకేష్ ఆదేశాల మేరకే అమరావతికి ఇసుక తరలిస్తున్నామని కార్యకర్తలకు మోసపు మాటలు చెపుతున్నారు. అమరావతి పక్కనే కష్ణానది ఉండగా మన్నేరు నుంచి ఇసుక తరలించాల్సిన అవసరం ఏముందనికార్యకర్తలు ప్రశ్నిస్తే దబాయింపునే సమాధానాలు అవుతున్నాయి. గుడ్లూరు మండలంలోనూ ఇసుక తవ్వకాలు తక్కువ ఏమీ కాదు. దారకానిపాడు, దప్పలంపాడు, పరకరటపాడు పరిసరాల్లో అధికార పార్టీ నాయకుడు ఇష్టానుసారం ఇసుక తోవ్వకుంటున్నాడు. దప్పలంపాడుకు చెందిన ఓ నాయకుడు మన్నేరులో ఇసుక తవ్వి కావలి పట్టణానికి తరలిస్తున్నాడు.లింగసముద్రం మండలం వి ఆర్ కోట ,వలేటివారిపాలెం మండలం కలవల్ల పరిసరాల్లోనూ మన్నేరు లో ఇసుక అక్రమ తవ్వకాలకు ఆలవాలమవుతుంది. కందుకూరు పట్టణంలో ఏ రోజు చూసినా అక్రమంగా ఇసుక సరఫరా చేసే ట్రాక్టర్లు పరుగులు పెడుతున్నాయి. పాలూరు ,దొండపాడు పరిసరాల నుంచి ఇసుక తెచ్చి కందుకూరు పట్టణంలో విక్రయిస్తున్నారు. బహిరంగంగానే ఇసుక అక్రమ తవ్వకాలు చేసి విక్రయాల సాగిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. తాము పరిశీలిస్తున్నామని చెప్పుకోవడానికి గుడ్లూరు, ఉలవపాడు మండలాల్లో పోలీసులు అప్పుడప్పుడు కొన్ని ఇసుక ట్రాక్టర్లు పట్టుకుంటున్నారు.

ఇసుక నిల్వ చేసిన దృశ్యం

సబ్ కలెక్టర్‌కు బొకే అందజేస్తున్న బుర్రా మధుసూదన్ యాదవ్

సబ్ కలెక్టర్‌ను కలిసిన 'బుర్రా'

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజని భుధవారం కందుకూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్, మాజీ ఎఎంసి ఛైర్మన్ తోకల కొండయ్య , వైసిపి మర్యాద పూర్వకంగా కలిశారు. పలు ప్రజా సమస్యలపై చర్చించారు.

కార్యకర్తలతో భేటి అయిన బుర్రా

కార్యకర్తలతో 'బుర్రా' భేటి

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు నియెజకవర్గం వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ బుధవారం వైసిపి కార్యాలయంలో వివిధ మండలాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని తాజా పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. కార్యకర్తలు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పురపాలక సంఘం.కమిషనర్ కె అనూష ఆదేశాల మేరకు బుధవారం కందుకూరు పట్టణంలోని ఖాజిపాలెం,జనార్ధన్ స్వామి గుడి వీధి, పోతురాజుమిట్ట,చాకలిపాలెం మొదలైన ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేపట్టారు. యాంటి లార్వ స్ప్రేయింగ్ చేయించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్‌పి

ప్రజాశక్తి-నెల్లూరు

సిబిఐ, ఈడి, ఎసిబి, కస్టమ్స్ , పోలీసు అధికారులు వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టు అనేవి ఉండవని ఇటువంటి వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహ రించాలని, ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎస్‌పి జి.కృష్ణకాంత్ పిలుపు నిచ్చారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. నేటి ఆధునిక యుగంలో సాంకేతిక సరికొత్త పుంతలు తొక్కుతుందని, దీనిని ఆసరాగా తీసుకోని సైబర్ నేరస్తులు రకరకాలుగా నేరాలకు పాల్పడుతు న్నారన్నారు. ప్రజలు సైబర్ నేరగాళ్ల చేసే ఫోన్ కాల్స్‌కు గురై అనవసరంగా నగదు పోగొట్టుకోవద్దన్నారు. సోషల్ మీడియా వేదికగా వేధింపులకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం చర్యలు చేపడతామన్నారు. మరి కొంత మంది సైబర్ నేరస్తులు పోన్ చేసి మీ సిమ్ ద్వారా ఫైనాన్సియల్ ఫ్రాడ్ జరిగిందని, మీకు అరెస్ట్ వారెంట్ వచ్చిందని, ఏసిబి అధికారులని మీకు ఆదాయానికి మించిన ఆస్థులు ఉన్నాయని భయభ్రాంతులకు గురిచేస్తూ, అధికారులు, నాయకులను లక్ష్యంగా చేసుకొని కొత్త పంథాలో సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కొత్త వ్యకుల నంబర్ల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, వీడియో కాల్స్‌కు రెస్పాండ్ కావద్దన్నారు. ఇప్పటికే పోలీసు అధికారులు సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. సైబర్ నేరాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన సైబర్ మిత్ర వాట్సాప్ నంబరును 9121211100, 1930 సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌పి కృష్ణ కాంత్

ఆశా వర్కర్‌ను విధుల్లోకి తీసుకోవాలి

కొనసాగుతున్న రిలే దీక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు

రావులకొల్లు ఆశా వర్కర్ పందిటి విజయమ్మను విధుల్లోకి తీసుకోవాలని, అప్పటి వరకు తాము రిలే దీక్షలుకొనసాగిస్తామని, అధికారులు ఎటువంటి బెదిరింపు చర్యలకు పాల్పడినా తాము అదరేది.. బెదిరేది లేదని ఎపి ఆశా వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ నాయకులు పేర్కొన్నారు. ఎపి ఆశా వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అక్రమంగా తొలగించిన రావులకొల్లు ఆశా వర్కర్ పందిటి విజయమ్మను విధుల్లోకి తీసుకోవాలని, కలెక్టరేట్ వద్ద చేస్తున్న రిలే దీక్షలు బుధవారం నాటికి ఆరో రోజుకి చేరాయి. ఈ దీక్షలను ఉద్దేశించి సిఐటియు నగర కార్యదర్శి జి. నాగేశ్వరరావు మాట్లాడారు. కలిగిరి మండలం, రావులకొల్లు గ్రామంలో పనిచేస్తున్న ఆశా వర్కర్ ని ఎటువంటి ఆరోపణలు లేకుండా, రాజకీయ కారణాలతో తొలగించడం దుర్మార్గమన్నారు. గత 18 సంవత్సరాల నుండి ఆమె పైన ఎటువంటి ఆరోపణలు లేవన్నారు. డిఎంహెచ్ఒ అధికార పార్టీ సర్పంచి ఒత్తిళ్లకు తలొగ్గి ఎంక్వయిరీ రిపోర్టు ఇవ్వడం సరికాదన్నారు. వెంకటనే తొలగించిన ఆశ వర్కర్‌ను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆరో రోజు రిలే దీక్షలకు సంఘీభావంగా శ్రామిక మహిళ సంఘం నాయకులు, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, సిఐటియు నాయకులు అల్లాడి గోపాల్, కె. పెంచల నరసయ్య, సురేంద్ర పాల్గొన్నారు.

దీక్షలు చేస్తున్న ఆశా వర్కర్లు

బోరు వేయిస్తున్న ఎంపిడిఒ శ్రీనివాసులు

స్వచ్ఛ నీరు అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి - లింగసముద్రం : ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయం అని మండల పరిషత్ అభివద్ధి అధికారి కట్టా శ్రీనివాసులు తెలిపారు. బుధవారం లింగస ముద్రంలోని ప్రభుత్వ పాఠశాల పక్కనే ఉన్న పంచాయతీ స్థలంలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు బోరు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ జనరల్ ఫండ్ 15వ ఆర్థిక సంఘం పంచాయతీ నిధులు అన్ని కలిపి సుమారు రూ. 6 లక్షలతో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆ ప్లాంట్ ద్వారా ప్రజలకు పరిశుభ్రమైన మంచినీటిని అందిస్తామన్నారు. ఆ ప్లాంటు పంచాయతీ ప్రజలకు, ముఖ్యంగా లింగసముద్రం గ్రామస్తులకు ఉపయుక్తంగా ఉంటుం దన్నారు. మండల తెలుగు యువత అధ్యక్షులు అడపా రంగయ్య,టిడిపి నాయకులు అర్ధాకుల పెద్ద సత్యం,కిలారి తిరుపతయ్యఇంజనీరింగ్ అసిస్టెంట్ జె.స్రవంతి ఉన్నారు.

పోలీస్‌స్టేషన్‌కు తరలించిన ఇసుక ట్రాక్టర్లు

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలోని అన్నెబోయినపల్లి మన్నేరు నుంచి బుధవారం తెల్లవారు జామున 3 గంటల సమయంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు లింగసముద్రం ఎస్ఐ షేక్ మహబూబ్ సుభానికి సమాచారం అందింది.దీంతో ఎస్ఐ మహబూబ్ సుభాని తన సిబ్బందితో గ్రామ శివారులో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. సదరు ముగ్గురు ట్రాక్టర్ డ్రైవర్ల పై కేసు నమోదు చేశారు. ఆ మూడు ఇసుక ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

వైభవంగా అభిషేకం

ప్రజాశక్తి-కందుకూరు

అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవీ నవరాత్రి ఉత్సవాల ఆలయ ఇఒ కష్ణవేణి ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా జరుగుతున్నాయి. ఏడో రోజు బుధవారం అంకమ్మ తల్లి అమ్మవారికి ఉదయం అమ్మవారికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో వైభవంగా అభిషేకం నిర్వహించారు. అమ్మవారిని కన్నుల పండుగగా అలం కరించారు. కుంకుమ పూజ నిర్వహించారు.ఉభయదాతలు రవ్వా శ్రీనివాసులు ధర్మపత్ని అరుణ, సోమిశెట్టి శివకుమార్ ధర్మపత్ని ప్రేమ ప్రవల్లిక, బొట్లగూడూరు శేషగిరి ధర్మపత్ని నాగ శైలిజ, దారుకు మల్లి వెంకట నరసారెడ్డి ధర్మపత్ని వెంకటలక్ష్మి, కుందూరు రమణారెడ్డి ధర్మపత్ని ఈశ్వరమ్మ.అమ్మవారి సేవలో పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఇఒ కష్ణవేణి, భక్తులు పాల్గొన్నారు.

చమురు శుద్ధి కర్మాగారం రామాయపట్నానికే..?

ఎంపి 'వేమిరెడ్డి' వెల్లడి

ప్రజాశక్తి-కందుకూరు

ప్రతిపాదిత భారత పెట్రోలియం కార్పొరేషన్ (బిపిసిఎల్) చమురు శుద్ధి కర్మాగారం రామాయపట్నం ఓడరేవు పరిసరాలల్లోనే ఏర్పాటు కానుంది. ఈ విషయాన్ని పిబిసిఎల్ ఇంకా అధికారికంగా ప్రకటించలేదు గానీ. నెల్లూరు లోక్‌సభ నియోజకవర్గ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కర్మాగారం మన చెంతకే వస్తుందని రెండు రోజుల కిందట ప్రకటించారు. నెల్లూరులో జరిగిన స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ వర్క్ షాప్‌లో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ విషయం చెప్పారు. రూ. 60 వేల కోట్ల పెట్టుబడితో బిపిసిఎల్ మన రాష్ట్రంలోని తీర ప్రాంతంలో చమురు శుద్ధి కర్మాగారంతో కలగలిసిన పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయాలని గత జులైలోనే ప్రతిపాదించిన విషయం తెలిసిందే. వాస్తవానికి 2014లో చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్ విభజన చట్టంలోనే ఈ ప్రతిపాదన ఉంది. హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ గానీ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ గానీ మన రాష్ట్ర సముద్ర తీర ప్రాంతంలో చమురు శుధి కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని పునర్ విభజన చట్టంలో ప్రతిపాదించారు. అయితే ఈ ప్రతిపాదన పదేళ్ల గడిచిన పట్టాలెక్కలేదు. ఇప్పుడు బిపిసిఎల్ ప్రతినిధులు జులై 10న అమరావతిలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి చమురు శుద్ధి కర్మాగారం ప్రతిపాదన తెచ్చారు. కర్మాగారం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం మూడు వాడరేవుల ప్రాంతాలను సూచించింది. నెల్లూరు జిల్లాలోని రామా యపట్నం ఓడరేవుతోపాటు మచిలీపట్నం ఓడరేవు, శ్రీకాకుళం జిల్లా మూలాపేట వాడరేవులో ఒకచోట కర్మాగారం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది ఈ విషయమై సమగ్ర నివేదిక అక్టోబర్‌లోగా తమకు సమర్పించాలని బిపిసిఎల్ ప్రతినిధులను అప్పట్లో చంద్రబాబు నాయుడు కోరారు. ఇంకా బిపిసిఎల్ సమగ్ర నివేదికను సమర్పించకపోయినప్పటికీ కర్మాగారం ఏర్పాటుకు రామయపట్నం ఓడరేవు ప్రాంతాన్ని ఎంచుకొన్నట్లు దీనిని వేమిరెడ్డి మాటలు ద్వారా తెలుస్తోంది. చమురు శుద్ధి కర్మాగారం ,పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ను 12 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యంతో వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయాలని బిపిసిఎల్ యోచిస్తోంది.. తొలిదశ నిర్మాణానికే వెయ్యి ఎకరాలు సరిపోతాయి. కర్మాగారం పనులు పూర్తిస్థాయిలో నిర్మించడానికి ఐదేళ్ల సమయం పడుతుంది. తుది దశ నిర్మాణానికి 5000 ఎకరాల స్థలం అవసరం. రామాయపట్నం ఓడరేవు పరిసరాల్లోని చేవూరు, రావూరు, ఏలూరుపాడు, సాలిపేట గ్రామాల్లో 5000 ఎకరాల భూసేకరణకు ఇప్పటికే రాష్ట్ర మారి టైం బోర్డు సన్నాహాలు చేస్తుంది. ఇందుకోసం కావలి కేంద్రంగా ప్రత్యేక కలెక్టర్ కార్యాలయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇదే జరిగితే కందుకూరు నియోజకవర్గం ప్రత్యేకించి గుడ్లూరు మండలం ప్రగతి పథంలో పయనించే అవకాశముంది.

ఇదే రామాయపట్న ఓడరేవు

జిల్లా వైద్యురాలికి అంతర్జాతీయ గుర్తింపు

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రముఖ సామాజిక సేవకులు, డాక్టర్ ముత్తు పద్మందల, బోలిగర్ల నాగభూషణమ్మ దంపతుల కుమార్తె డాక్టరు కృష్ణశ్రీ పద్మందలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ప్రతిభ ఆధారంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో విధ్యనభ్యసిం చేందుకు సీటు సాధించింది. అక్టోబరు 1న హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ నుంచి డాక్టరేట్ పట్టాను పొందారు. 'క్వాలిటీ ఆఫ్ లైఫ్ అండ్ రెటినోబ్లాస్టోమా ఐ క్యాన్సర్' అన్న అంశంపై విజయవం తంగా(ప్రబంధం) వివరణ ఇచ్చారు. 2023లో కెన్యా దేశంలో జరిగిన ఐఎస్ఓఓ (ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ ఆక్యులార్ ఆంకాలజీ) సమావేశంలో తన పరిశోధనను ప్రదర్శించారు. 2024లో సీటెల్‌లో జరిగిన ఏఆర్‌విఓ (అసోసియేషన్ ఫర్ రీసెర్చి ఇన్ విజన్ అండ్ ఆఫ్తాల్మాలజీ) సమావేశంలో కూడా పాల్గొన్నారు. అంతర్జాతీయ పురస్కారం అందుకున్న డాక్టరు కృష్ణశ్రీ మాట్లాడుతూ తన డాక్టరేట్ ప్రయాణంలో కుటుంబ సహకారం ఎంతో కీలకమైందని, తన సోదరి మోహనలక్ష్మీ పద్మందల తల్లిదండ్రులతో కలిసి ఆర్థికంగా బలంగా నిలిచారని, వారికి తన కతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అదే విధంగా తనకు విద్యాబుద్దులు నేర్పిన గురువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు అందించిన మద్దతుకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. "పట్టుదల, సహనం విజయానికి కీలకం" అని తాను భావిస్తున్నామన్నారు. రెటినోబ్లాస్టోమా కంటి క్యాన్సర్‌పై తన పరిశోధనతో, క్యాన్సర్ తర్వాత పిల్లల జీవన నాణ్యతను మెరుగుపరిచే దిశగా తన కషిని మరింత విస్తతం చేయనున్నట్లు కష్ణశ్రీ తెలిపారు.

పట్టా అందుకుంటున్న వైద్యురాలు

త్రివేండ్రంలో కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి-నెల్లూరు

దేశంలోని ఇతర రాష్ట్రాల్లో సమర్థవంతంగా నిర్వహిస్తున్న మెరుగైన పురపాలక సేవలను అధ్యయనం చేసి నివేదిక అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిషనర్ల బందంలో కార్పొరేషన్ కమిషనర్ ఎమ్. సూర్యతేజ పాల్గొన్నారు. "బెస్ట్ ప్రాక్టీసెస్ ఆధర్ స్టేట్స్" కార్యక్రమంలో భాగంగా సోమవారం నుంచి జరుగుతున్న ఈ అధ్యయన బందంలో సభ్యునిగా ఆయన బుధవారం నాడు కేరళలోని త్రివేండ్రం కార్పొరేషన్ సందర్శించారు. అందులో భాగంగా ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ సందర్శించారు. అనంతరం పారిశుధ్య సిబ్బందితో పాటు చెత్త సేకరణ అనంతరం వ్యర్థాల సేకరణ, తరలింపు, వేరుచేయుట, కొంపోస్ట్ యార్డ్ నిర్వహణ పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.

ఉపాధి సిబ్బందినుద్దేశించి మాట్లాడుతున్న ఎంపిడిఒ

'ఉపాధి' సిబ్బందితో సమీక్ష

ప్రజాశక్తి-కందుకూరు :ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ఫారం పాండ్, రూఫ్ టాప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ పనులు చేపట్టాలని ఎంపిడిఒ రత్న జ్యోతి అన్నారు.కందుకూరు మండల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయంలో మేట్‌లు, సిబ్బందితో బుధవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రత్న జ్యోతి మాట్లాడుతూ అమత్ సరోవర్ పనులు, హార్టికల్చర్ పనులు, ట్రెంచ్ పనులు,ప్రభుత్వ స్థలాలలో మొక్కల పెంపకం, చెరువుకు సంబంధించి రైతుల పొలాలకు వెళ్లే కాలువలను మరమ్మత్తుల పనులుతదితర అంశాలపై అవగాహన కల్పించారు. అడిగిన ప్రతి ఒక్క ఉపాధి కూలీకి పనిని కల్పించాలని పేర్కొన్నారు. ఎన్ ఎం ఎం ఎస్ ఎస్ ఫొటోలు కచ్చితంగా నాలుగు పనికి వచ్చిన వారికే క్యాప్చర్ చేయాలని కోరారు. ఉపాధి హామీ పథకం పనులను కూలీలు చేత నాలుగు గంటలసేపు పని చేయించాలని ఆమె చెప్పారు. కొలతలు ప్రకారం పనిచేయాలని, పనికి తగ్గ కూలీను పొందాలని సూచించారు. ఎపి ఓ ఎల్ వి సుజాత, టి ఏలు వీరయ్య, బ్రహ్మనాయుడు,సిఒ లత ఉన్నారు.

రైతులకు సూచనలు

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని ఓగూరు, వెంకటాద్రిపాలెం గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం బుధవారం నిర్వహించారు. వి రాము మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అనుబంధ శాఖలన్నింటిని ఒకే చోటికి తీసుకొచ్చి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమం అని తెలిపారు. కృషి విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ జె.జ్యోతి మినుము, శనగ వేసే రైతులు తప్పనిసరిగా సూడోమోనాస్, ట్రైకోడేర్మా విరిడితో 10 గ్రాములు ఒక కేజీ విత్తనానికి విత్తన శుద్ధి చేసి విత్తుకొనినచో వేరు కుళ్ళు తెగులు రాకుండా కాపాడుకోవచ్చన్నారు. మాచవరం పశు వైద్యాధికారి డాక్టర్ ఈ.చెన్నకేశవలు మాట్లాడుతూ గొర్రెలు మేకలు పోషకులకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ క్రింద 1నుండి 4కోట్లు వరకు 50 శాతం రాయితీ తో అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు, కె వి కె శాస్త్రవేత్త డా ,మయాంక్ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారి బి.లక్మి నారాయణ , ప్రకతి వ్యవసాయ అధికారులు పి మాధవ, సి హెచ్ రాజా మరియు రెండు గ్రామాల ,గ్రామ వ్యవసాయ సహాయకులు కె శరత్ కుమార్, ఎం.నాగరాజు ఉన్నారు.

మాట్లాడుతున్న ఎఒ రాము

వైన్ షాపుల కేటాయింపులో అక్రమాలు : కాకాణి

ప్రజాశక్తి -నెల్లూరు : వైన్‌షాప్‌ల కేటాయింపునకు అప్పుడే కమిషన్లు,నిర్వ హణకు వాటాల పేరుతో, ప్రిట్యాక్స్ వసూళ్లు, టీడీపీ ప్రజాప్రతినిధుల బెదిరింపులు, ఎక్సైజ్ అధికారులకూ తప్పని బ్లాక్‌మెయిల్ ఇలా పలు అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆక్షేపణ వ్యక్తం చేశారు. బుధవారం మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారదర్శకమైన మద్యం విధానం అమలు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం అందుకు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి ఆక్షేపించారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి, ప్రజాధనాన్ని కాజేసేలా టీడీపీ కూటమి నేతలు పని చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. వైన్‌షాప్‌ల అప్లికేషన్లలో సిండికేట్ల రాజ్యం సాగుతోందని, ఏ ప్రాంతంలో, ఏ దుకాణానికి ఎవరు దరఖాస్తు చేయాలనేది వారే నిర్దేశిస్తున్నారని తెలిపారు. వైన్‌షాప్‌ల కేటాయింపునకు అప్పుడే కమిషన్లు మొదలు పెట్టారని, షాప్‌ల నిర్వహణకు వాటాల పేరుతో ప్రిట్యాక్స్ వసూలు చేస్తున్నారని, చివరకు ఎక్సైజ్ అధికారులనూ వదలకుండా బ్లాకమెయిల్ చేస్తున్నారని కాకాణి తెలిపారు.

కంటైనర్ టెర్మినల్ సాధనకు కృషి

ప్రజాశక్తి-ముత్తుకూరు

అదాని కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ సాధనకు విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో 15న షాదీ మంజిల్లో సదస్సును నిర్వహిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. ముత్తుకూరు మండలంలోని కృష్ణపట్నం గోపాలపురం ముత్తుకూరు నర్సాట్ పాలెం బలిజపాలెం సుబ్బారెడ్డి పాలెం గ్రామాల వాగు నార్వెంపల్లి గ్రామాల్లో ఉండే యూత్తో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం వి రమణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.హర్ష మాట్లాడారు. 15 న జరుగుతున్న సదస్సుకు యూత్ అధిక సంఖ్యలో పాల్గొని కంటైనర్ టెర్మినల్ తిరిగి ప్రారంభించే విధంగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందని పిలుపునిచ్చారు.

తాగునీటి సమస్యకు పరిష్కారమే లక్ష్యం

ప్రజాశక్తి-వరికుంటపాడు : తాగునీటి సమస్య లేకుండా చూడడమే లక్ష్యంగా పని చేస్తామని సర్పంచ్ కూండ్ల నాగేశ్వరి, మాజీ మండల ప్రచార కార్యదర్శి మారెంరెడ్డి రామకృష్ణ అన్నారు. తమ గ్రామమైన తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో చేతిపంపు చెడిపోయిందని స్థానిక గ్రామస్తులు రామకృష్ణ దృష్టికి తేవడంతో ఆ సమస్యను స్థానిక సర్పంచ్ కూండ్ల నాగేశ్వరి లక్ష్మి నర్సయ్య దృష్టికి తీసుకువెళ్లారు. వారు వెంటనే స్పందించి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెళ్లి మరమ్మతులు చేపట్టి ప్రజల దాహార్తిని తీర్చారు. అలాగే సచివాలయంలో బాత్రూములో నీటి సౌకర్యం లేక అధికారులు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పంచాయతీ నిధులతో పైప్లైన్ ఏర్పాటు చేశారు. సమస్యను పరిష్కరించడంతో గ్రామ ప్రజలు ఆనందాన్ని వ్యక్త పరిచి అభినందించారు.

మాతా, శిశు మరణాలను నివారించాలి

ప్రజాశక్తి-కావలి : ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకం కింద వెంగళరావు నగర్ పి.హెచ్.సి, డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ, జవహర్ భారతి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమ్య మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు రక్త హీనతను అధిగమించాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, తద్వారా మాతృ శిశుమరణాలు నివారించ వచ్చన్నారు. తదుపరి డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ వారు ఐరన్, పోలిక్, కాల్షియం, విటమిన్స్ పంపిణీ చేశారు. డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ మనోహరరెడ్డి, డైరెక్టర్ తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి, సిఐ ప్రసాద్, సూపర్వైజర్ సుగుణమ్మ, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, గర్భిణులు, బాలింతలున్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : నెల్లూరు - ముంబయి జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు ఆత్మకూరు పోలీసులు ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నట్లు సిఐ గంగాధర్ తెలిపారు. సర్కిల్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతంలో వాహనాల స్పీడు నియంత్రణ కోసం రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయించామన్నారు. జిల్లా ఎస్పి కృష్ణకాంత్ ఆదేశాలతో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఆత్మకూరు సర్కిల్ పరిధిలోని మర్రిపాడు సరిహద్దు వరకు జాతీయ రహదారిపై మొత్తం 7 ప్రాంతాల్లో అధిక ప్రమాదాలు జరిగే ప్రాంతాలుగా గుర్తించి ఆ ప్రాంతాలలో వీటిని రెండు రోజులలో ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. ఆత్మకూరు సిఐ కార్యాలయం జాతీయ రహదారిపై ఏర్పాటు చేయనున్న డ్రమ్ములను ఆయన పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు.

14 నుంచి 'పల్లె పండుగ'

ప్రజాశక్తి-ఉదయగిరి : 14వ తేదీ నుంచి పల్లె పండుగ పంచాయతీరాజ్ వారోత్సవాలు జరిగేందుకు మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పల్లె పండుగ పంచాయతీరాజ్ వారోత్సవాల నిర్వహణపై పంచాయతీరాజ్ ఉపాధి శాఖల అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 14వ తేదీ నుంచి 21వ తేదీ వరకు వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్కళ్యాణ్ అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపిడిఒ శ్రీనివాసులు అధికారులు పాల్గొన్నారు.

రెడ్క్రాస్లో రక్తదానం

ప్రజాశక్తి-కావలి : జాతీయ రక్తదానోత్సవాల్లో భాగంగా ఆంధ్ర విద్యార్థి సంఘం (ఎవిఎస్) ఆధ్వర్యంలో బుధవారం పలువురు కార్యకర్తలు కావలి రెడ్క్రాస్ రక్తకేంద్రంలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం అత్యుత్తమ అభిరుచి అని అన్నారు. ప్రతీ విద్యార్థి సంవత్సరంలో కనీసం ఒక్కసారి రక్తదానం చేయాలన్నారు. కార్యక్రమంలో కావలి రెడ్క్రాస్ చైర్మన్ లవి ప్రకాష్, ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆశోక్ రెడ్డి, ఆంధ్ర విద్యార్థి సంఘం (ఎవిఎస్) కావలి కార్యకర్తలు అభిషేక్, మహంత్ రెడ్డి, సృజన్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'డయల్ యువర్ డిఎం'

ప్రజాశక్తి-కావలి : గురువారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎపిఎస్ ఆర్టిసి డిపో మేనేజర్ రావూరు శ్రీనివాసులు తెలిపారు. ప్రజలు ప్రయాణికులు తమ సమస్యలు, సూచనలు 9959225643 నెంబర్కు ఫోన్ చేసి తెలపాలని, వీరిన అన్ని సమస్యలు వెంటనే పరిష్కరిస్తామన్నారు. గత డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను అన్నింటిని పరిష్కరించామని ఆయన వివరించారు. కావలి డిపో పరిధిలోని కావలి, జలదంకి, కలిగిరి, బోగోలు, కొండాపురం, దగదర్తి ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-కావలి : దసరా నవరాత్రి ఉత్సవాలలో జనసేన నాయకులతో కలిసి కావలి సాయిబాబా గుడిలో హోమం, పూజలలో జనసేన పార్టీ ఇన్చార్జ్ ఆళహరి సుధాకర్, జనసేన నాయకులు బుధవారం పాల్గొన్నారు. జనసేన పార్టీ కావలినియోజకవర్గం తరుపున కావలి పట్టణంలో జరిగిన దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వాయునందన రోడ్డు, సాయిబాబా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమాల్లో ఇన్చార్జ్ ఆళహరి సుధాకర్ ఆధ్వర్యంలో నాయకులు మస్తాన్, సాధు శ్రీధర్, బాబు, మందా శ్రీను, ఆగస్టిన్, ఈశ్వర్, నాని తదితర నాయకులు, వీర మహిళలు పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు. తదుపరి కమిటీ సభ్యులు ఆళహరి సుధాకర్ను శాలువాతో సత్కరించారు.

నరసారెడ్డి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని నుప్పూరు పాడు వైసిపి నాయకులు దొగ్గల నరసారెడ్డి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను మాజీ ఎంఎల్ఏ మేకపాటి విక్రమ్రెడ్డి పరామర్శించారు. బుధవారం వారి నివాసానికి చేరుకున్న మేకపాటి, దొగ్గల నరసారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వైసిపి నాయకులు గడ్డం శ్రీనివాసులురెడ్డి, బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి తదితరులున్నారు.

పోస్టల్ ఆధ్వర్యంలో ర్యాలీ

ప్రజాశక్తి-కావలి : జాతీయ పోస్టల్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కావలి ప్రధాన తపాలా కార్యాలయం ఆధ్వర్యంలో కావలి అనుబంధిత సబ్ పోస్టు ఆఫీసులు, బ్రాంచ్ పోస్టు ఆఫీసుల సిబ్బందితో బుధవారం ప్రజలకు అందించే 'పోస్టల్ సేవలు' వివరిస్తూ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కావలి ఐ కాన్ 100 అడుగుల జాతీయ జెండా (ఐ లవ్ కావలి) సెంటర్ నుండి కావలి ప్రధాన తపాలా కార్యాలయం వరకు ఘనంగా సాగింది. ఈ ర్యాలీని కావలి ఆర్ డి ఒ ఎం.వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ ర్యాలీలో అగ్రహారం కావలి ప్రధాన పోస్టు కార్యాలయం హెడ్ పోస్టుమాస్టర్ ఎ.వి. కృష్ణయ్య, నెల్లూరు డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, కావలి సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టు ఆఫీసెస్ ఆర్. మల్లేశ్వరరావు, కావలి డిప్యూటీ పోస్టుమాస్టర్ ఎం.ఐ. కె.సాయి, పోస్టల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సంయుక్త నృత్య కళానిలయం ప్రారంభం

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం క్రిస్టియన్ పేట మెయిన్ లైన్లో "సంయుక్త నృత్య కళా నిలయం" రెండో బ్రాంచ్ని బుధవారం డాక్టర్ సి హెచ్ విజయ్ భాస్కర రావు, డాక్టర్ సి హెచ్ రవికాంత్ చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ వి.వి. సుబ్బారావు, డాక్టర్ పి శ్రీధర్, డాక్టర్ పి శివ ప్రసాద్ డాక్టర్ టి రమ్యశ్రీ, డాక్టర్ డి కె కిశోర్, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు యమ్.అజిత్ బాబు, ఉపాధ్యాయులు జి కృష్ణ, విశ్రాంత లెక్చరర్ ఎమ్ వి ఎస్ ప్రసాద్ రావు, సంయుక్త నృత్య కళా నిలయం నాట్య గురువు గంగవరపు లిఖిత, సురేంద్ర, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. రెండో బ్రాంచ్ ఆవరణను అందజేస్తున్న ఉషా స్వర్ణ్ హోమ్ వైద్యులు డాక్టర్ బి సతీష్ – డాక్టర్ పి ఉషారాణి దంపతులను అభినందించారు.

మంత్రి ఆదేశాలతో పూడికతీత పనులు

- ప్రజాశక్తి వార్తకు స్పందన
- మంత్రిని అభినందిస్తున్న రైతు సంఘాలు

పూడికతీత పనులు చేయిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు, దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో బుధవారం అధికారులు రాయలనాటి చెరువు సప్లయి కెనాల్ కాలువలో పూడికతీత పనులు చేపట్టారు. రైతుసంఘాల నాయకులు వినతులు, ప్రజాశక్తి దినపత్రికలో వచ్చిన వార్తలకు సంబంధించి మంత్రి ఆనం స్పందించడం అభినందనీయమని నాయకులు హర్షం వ్యక్తం చేశారు. దశాబ్దాల కాలంగా రైతులకు, ప్రజలకు, పశువులకు జీవనాధారమైన ఆత్మకూరు రాయలనాటి చెరువు నేడు పాలకుల ఆదరణ కరువై మరమ్మతులకు గురై చెరువు కట్టమీద ఎత్తైన కంప చెట్ల పొదలతో నిండి ఉంది. శిథిలావస్థకు చేరుకునే పరిస్థితి నెలకొంది. 1098 ఎకరాల విస్తీర్ణంతో ఆత్మకూరు చెరువుకు 6 తూములను అనుసంధానం చేస్తూ పంటలకు పారుదల కాలువలు ఏర్పాటు చేశారు. ఆ కాలువల కింద 2660 ఎకరాల భూమిని వ్యవసాయం చేసుకుని వీలు కల్పించారు. కాలక్రమంలో ఆ సంఖ్య 5,600 ఎకరాలకు చేరింది. అలాంటి చరిత్ర కలిగిన చెరువు తల్లి, తండ్రి లేని అనాథలా ఆదరణ కోసం ఏ మహానుభావుడైన పట్టించుకోకపోతారా అని ఎదురు చూస్తూ ఉంది. అలాంటి సమయంలో ఎపి రైతు సంఘం, కౌలు రైతు సంఘం నాయకులు లక్కు కృష్ణ ప్రసాద్, గంటా లక్ష్మీపతి, కృష్ణమోహన్ నిత్యం చెరువు పరిస్థితులను గమనిస్తూ చెరువు వద్దకు వెళ్లి పర్యవేక్షించి, మరమ్మతులకు గురైన పంట కాలువలో పూడికతీత పనులు చేపట్టాలని అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇటీవల చెరువు సప్లయి కెనాల్ పూడికతీత పనులు చేయించాలని అధికారులను రైతు సంఘం కోరింది. ఈ విషయాన్ని ఎపి రైతుసంఘం నాయకులు అధికారుల ద్వారా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దాంతో స్పందించిన వెంటనే పనులు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. మంత్రి రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ఇరిగేషన్ యంత్రాంగం పనులు ప్రారంభించింది. 7.2 కిలోమీటర్ల నీటి కాలువ రెండు జెసిబిలతో సహాయంతో పనులు ప్రారంభించారు. సప్లయి కెనాల్ పొదల తోటి, జమ్ముతోటి నిండిపోయి ఉండడంతో ఉత్తరకాలువ నీరు ఇప్పటి వరకు ఆత్మకూరు రైతులకు అందలేదు. ప్రస్తుతం పూడికతీత పనులు చేపడుతుండడంతో రైతులు మంత్రి రామనారాయణరెడ్డి ఇరిగేషన్ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు.

ప్రభుత్వ విధానాలతో
రోడ్డున పడిన భ.ని.కా.

ప్రజాశక్తి - నెల్లూరు

తెలుగుదేశం ప్రభుత్వ విధానాలతో భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారని వైసిపి రూరల్ ఇన్చార్జి ఆనం విజయకుమార్ రెడ్డి అన్నారు. బుధవారం నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా నేడు కెరెంట్ ఆఫీస్ సెంటర్లో ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. పార్టీ మారిన కార్పొరేటర్లు రాజీనామాలు చేసి.. టిడిపి తరపున పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. పార్టీ పదవులు అనుభవిస్తూ.. వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ తిట్టడం సిగ్గుచేటు అని అన్నారు. పార్టీ మారిన వారికి టిడిపి నుంచి టికెట్ వస్తాయన్న గ్యారెంటీ కూడా లేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైసిపి బలంగా ఉందని, ఉన్న వరదరిని కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ప్రజాసమస్యల పరిష్కారంలో భాగంగా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువాతోనే మంత్రులను కలిసి సమస్యలను పరిష్కరించ మని నిలదీస్తామన్నారు. వాళ్లు పని చెయ్యకపోతే ప్రజాశక్తితో తేల్చుకుంటామని హెచ్చరించారు.

ఆర్డిఒ పరిశీలన

ప్రజాశక్తి-బిట్రగుంట

ఈ-పంట సూపర్ చెక్ క్రాప్లో భాగంగా బుధవారం బోగోలు మండలం నాగులవరం గ్రామంలో రెండు సర్వే నెంబర్లను కావలి ఆర్డిఒ వంశీకృష్ణ పరిశీలించి మండల వ్యవసాయ అధికారిని విజయలక్ష్మిని సలహాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్ బాబు, రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఆర్డిఒ

విజేతకు బహుమతిని అందజేస్తున్న కట్టిపల్లి భవాని

ఎడ్ల పందేలు ప్రారంభం

ప్రజాశక్తి-అల్లూరు

మండలంలోని రాయపేట గ్రామంలో రాష్ట్రస్థాయి ఎడ్లబండ్ల పరుగు పందెం పోటీలను బుధవారం రాష్ట్ర ఉపాధిహామీ మాజీ కౌన్సిల్ మెంబర్ కట్టిపల్లి భవాని ప్రారంభించారు. ఈ సందర్భంగా కట్టిపల్లి భవాని మాట్లాడుతూ గ్రామీణ సాంప్రదాయకంగా జరిగే ఇలాంటి కార్యక్రమాలను పోత్సాహించి రైతులను ఉత్సాహ పరచడం అందరి బాధ్యత అని, ఇలాంటి ఉల్లాసవంతమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన రాయపేట కమిటీ యూత్ను అభినందిస్తున్నానన్నారు. పోటీలో గెలుపొందిన రైతులను అభినందించారు. కార్యక్రమంలో పప్పు సుధాకర్, గోల్ల నరసింహం, అమారి శ్రీకాంత్, దాసరి వేమ నారాయణ, కమిటీ మెంబర్లు గోల్ల మురళి, గోల్ల శీనయ్య, అమారి రాజశేఖర్, గోల్ల శ్రీనివాసులు, గోల్ల ప్రశాంత్, చంతాటి సందీప్, తదితరులు పోల్గొన్నారు.

100 రోజుల పాలనలో విధ్వంసం

- శంకర నగరంలో పర్యటించిన మాజీమంత్రి కాకాణి

ప్రజాశక్తి-అనంతసాగరం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనంతగా విధ్వంసం జరిగిందని, వైసిపి ప్రజాప్రతినిధులు, సానుభూతిపరులపై దాడులు చేయడం, వారి ఆస్తులను ధ్వంసం చేయడం, వ్యవస్థలను సైతం నిర్వీర్యం చేసే పరిస్థితి వచ్చిందని జిల్లా వైసిపి అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్రెడ్డితో కలసి ఆయన మండలంలోని శంకరనగరంలో పర్యటించారు. సర్పంచ్ పార్లపల్లి వరలక్ష్మి, రవికుమార్ రెడ్డి నివాసంలో గతంలో జరిగిన దాడుల విషయం, పోలీసు కేసు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి కాకాణి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే శంకరనగరం గ్రామంలో సర్పంచ్తో పాటు వారి కుటుంబ సభ్యులపై దాడులు చేసిన వారిని వదిలేసి దాడికి గురైన వారిపై కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టారన్నారు. మూడు నెలల పాటు వారిని జైల్లో పెట్టారన్నారు. వృద్ధులు, చదువుకునే వారు, సాఫ్ట్వేర్ ఉద్యోగులు ఇలాంటి వారిపై ఎలాంటి కారణం చూపకుండా రౌడీషీట్లు ఎలా తెరుస్తారని, పచ్చచొక్కాలను నమ్ముకుని ఖాకీలు ఇలాంటి అకృత్యాలకు పాల్పడితే తమ ప్రభుత్వం వచ్చిన తరువాత అధికారంలో కాకుండా ఇళ్లకే పరిమితమవుతారని, అప్పుడు శాశ్వతంగా పచ్చచొక్కాలు తగిలించుకోవాల్సి వస్తుందన్నారు. శాంతిభద్రతల విషయంలో శ్రద్ధ తీసుకోవాల్సిన పోలీసులు, సర్పంచ్ కుటుంబసభ్యులు ఇచ్చిన కేసును నీరుగార్చి రౌడీషీట్లు ఓపెన్ చేశామని, ప్రతీ ఆదివారం వచ్చి సంతకాలు పెట్టండని అంటున్నారని, ఈ అధికారం మీకెవరిచ్చారని ప్రశ్నించారు. అధికారం ఉందని ఇష్టానుసారంగా వ్యవహరిస్తే భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందన్నారు. జిల్లా ఎస్పి ఈ విషయమై పూర్తి వివరాలు తెలుసుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ విధ్వంసాలపై ప్రజలు రోడ్డెక్కితే మీ హయాంలో ఇలా జరిగిందని ప్రజలంతా చెప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, దానిపై ఎస్పిని తానూ, విక్రమ్రెడ్డి స్వయంగా కలిసి వివరిస్తామన్నారు. ఈ విషయాలన్నింటినీ రాష్ట్ర వైసిపి అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, తమనే స్వయంగా వెళ్లి వారికి బాసటగా నిలవాలని తెలిపారన్నారు. త్వరలోనే జగన్మోహన్ రెడ్డి జిల్లా పర్యటనకు వస్తున్నారని, మళ్లీ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్తామన్నారు. జిల్లాలో శిలాఫలకాలు, ఆస్తులు ధ్వంసం చేస్తున్నారని, ఏ అధికారులు, ఏ నాయకులు వాటిని ధ్వంసం చేశారో వైసిపి ప్రభుత్వం రాగానే మళ్లీ వారితోనే, వారి నిధులతో మళ్లీ కట్టించేలా చేస్తామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఏ నాయకుడికి ఇబ్బంది కలిగినా విక్రమ్రెడ్డితో కలసి తానూ పరిశీలిస్తానని తెలియజేశారు. ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతుందని, ఇలా ప్రతిపక్ష ప్రజాప్రతినిధులను, ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తే వారిపై పోరాడేందుకు తామంతా సిద్ధంగా ఉంటామని మేకపాటి విక్రమ్రెడ్డి అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు కూటమి ప్రభుత్వానికి అవకాశం కల్పించారని, వారికి ప్రతిపక్ష పార్టీగా తాము సైతం ప్రజలకు సుపరిపాలన అందించాలని సమయం ఇచ్చామని, అయితే అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నో ప్రజావ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నారన్నారు.

పర్యటిస్తున్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్రెడ్డి మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్రెడ్డి

ఆర్ఐ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-మర్రిపాడు

మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్గా కొమ్మి సాయికిరణ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలలో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న ఆర్ఐ సురేంద్ర ఉదయగిరికి బదిలీ కాగా వరికుంటపాడు ఆర్ఐ మర్రిపాడుకు వచ్చారు. నిరంతరం మండల ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండి భూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

విఆర్ఒ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి -వరికుంటపాడు

విరువూరు గ్రామ నూతన రెవెన్యూ అధికారిగా కొండా శ్రీను బుధవారం బాధ్యతలు చేపట్టారు. దుత్తలూరు మండలంలో విఆర్ఒగా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీలో భాగంగా ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న విఆర్ఒ పిడుగు ఆదినారాయణ సాధారణ బదిలీలో భాగంగా మండలంలోని కాంచెరువుకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా విఆర్ఒ శ్రీను మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని రెవెన్యూ పరమైన సేవలను ప్రజలకు సకాలంలో అందేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

ఎంపిడిఒగా శ్రీదేవి బాధ్యతలు

ప్రజాశక్తి-కావలి

కావలి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా సి.హెచ్. శ్రీదేవి బుధవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. కావలి ఇన్ఛార్జి ఎం.పి.డి.ఒ.గా పనిచేస్తున్న శ్రీధర్ జలదంకి ఎఒగా తన రెగ్యులర్ డ్యూటీకి వెళ్లగా, ఆయన నుండి శ్రీదేవి బాధ్యతలు చేపట్టారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు తప్పనిసరి

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని గర్భిణులు సంపూర్ణ ఆరోగ్యంతో శిశువుని జన్మించాలంటే ముఖ్యంగా వైద్య పరీక్షలను తప్పనిసరిగా చేయించుకోవాలని ప్రభుత్వ వైద్యులు ఠాగూర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష యోజన పథకం కింద గర్భిణులకు వైద్య పరీక్షలను ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి రక్త, మూత్ర పరీక్షలను నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గర్భిణులు కాన్పు అయ్యేంత వరకూ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రక్తహీనత సోకకుండా పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యంతో శిశువులను జన్మించి ఆరోగ్యంతో కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో పలువురు డాక్టర్లు ఆశాలు పాల్గొన్నారు.

రైతుల హామీలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-జలదంకి : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని ఎపి రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆ మేరకు సమస్యలను వెంటనే పరిష్కరించాలని బుధవారం వారు తహశీల్దార్కు వినతి పత్రాన్ని అందజేశారు. ఎపి రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు రావి మాల్యాద్రి, జిల్లా సభ్యులు గడ్డం మాల్యాద్రి, మండల కార్యదర్శి మేలంగి ఆంథోనీ, గోసు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారు బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-జలదంకి : తహశీల్దారుగా ఎం. ప్రమీల బుధవారం బాధ్యతలను చేపట్టారు. మండలంలో విధులు నిర్వహించిన తహశీల్దార్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఎం.ప్రమీల బాధ్యతలను చేపట్టారు. ఆమె బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలంలో విధులు నిర్వహించి బదిలీపై జలదంకికి బదిలీ అయ్యారు.

క్రీడాకారులకు ఆర్డిఒ అభినందనలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో జిల్లా నుంచి ఎంపికైన ఇద్దరు క్రీడాకారులను ఆత్మకూరు ఆర్డిఒ భూమిరెడ్డి పావని బుధవారం రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో అభినందించారు. ఉదయగిరి ఎంఇఒ తోట శ్రీనివాసులు మనవడు ఎస్.విఘ్నేష్, అనంతసాగరం మండలం కచిరిదేవరాయపల్లి గ్రామ రెవెన్యూ సహాయకుడు బండి రామయ్య కుమార్తె బండి తనూజలు రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొంది జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని ఆర్డిఒ పావని శాలువాలతో సత్కరించి అభినందించారు. ఇంకా అత్యుత్తమంగా రాణించి ఉత్తమ క్రీడాకారులుగా నిలవాలని వారికి అభినందనలు తెలిపారు.

క్రీడాకారులను అభినందిస్తున్న ఆర్డిఒ పావని

వార్డు సభ్యులకు శిక్షణ

ప్రజాశక్తి-వరికుంటపాడు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శిక్షణను ఎంపిడిఒ మల్లికార్జున ప్రారంభించగా కోర్సు డైరెక్టర్లు వారి విధివిధానాలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ గురువారం కూడా జరుగుతుందన్నారు.

పలుచోట్ల 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని చిన్న మాచనూరు, రామానాయుడు పల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం మండల వ్యవసాయ అధికారి ఎస్.రామమోహన్ నిర్వహించారు. చిన్న మాచనూరులో నిమ్మ పంటను రామానాయుడు పల్లి ఆర్బికె పరిధిలోని రాంపల్లి గ్రామంలో సాగులో ఉన్న వరి పంటను పరిశీలించారు. కార్యక్రమంలో ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.శివ నారాయణ పాల్గొని మాట్లాడారు. ఆర్ఎన్ఆర్–15048 వేసే రైతులు నెంబర్ రెండోవారం తరువాత నారు పోసుకొవాలని సూచించారు. ఎక్కువమంది రైతులు డ్రమ్ సీడర్తో వరి పంటను వేసుకోవడానికి మొగ్గు చూపుతున్నారు. కనుక శాస్త్రవేత్తల సిఫార్సు మేరకు సమగ్ర కలుపు యాజమాన్య పద్ధతులను పాటించాలని తెలియజేశారు. పొదలకూరు వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త డాక్టర్ వి.సురేఖా దేవి మాట్లాడుతూ కిలో విత్తనానికి 8 గ్రాముల సూడోమోనాస్ లేదా ఒక గ్రాము ట్రైసైక్లోజోల్ కలిపి విత్తన శుద్ధి చేసి వేసుకోవాలని తెలిపారు. కాండం తొలుచు పురుగు నివారణకు 5 సెంట్ల నారు మడికి 800 గ్రాము కార్బోఫురాన్ గుళికలు వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ గురు జయంతి, హార్టీకల్చర్ ఆఫీసర్ రాజశేఖర్, ఎఇఒ వెంకటేశ్వర్లు, మునీంద్ర మార్కెటింగ్, విఎఎలు, వెటర్నరీ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

మర్రిపాడులో..

ప్రజాశక్తి-ఉదయగిరి : రైతులు పండించిన పంటలలో తీసుకోవా ల్సిన సస్యరక్షణ యాజమాన్య పద్ధతులపై మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్, ఉద్యాన అధికారిణి జయశ్రీ అవగాహన కల్పించారు. బుధవారం మండల పరిధిలోని బండగానిపల్లి, జి చెరువు పల్లిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం లో వారు పాల్గొని మాట్లాడారు. పసుపులో ఆకుమచ్చ తెగులుకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సలహాలు సూచనలు చేశారు. అనంతరం పసుపును నాటే ముందు దుంప కుళ్ళు రాకుండా ఉండడానికి ట్రైకోడెర్మా వీడేను ఎరువుతో కలిపి ఇవ్వాల్సి ఉంటుందని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఉదయగిరిలో...

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మేజర్ పంచాయతీ లోని బుధవారం రైతు భరోసా కార్యాలయంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఎస్.సుభాషిణి, హరిణి, మార్కెటింగ్ శాఖ అధికారులు టిడిపి ముఖ్య నాయకులు, ఎంపిటిసి చిలుకపాటి వెంకటేశ్వర్లు యాదవ్, పులి వెంకటస్వామి యాదవ్, పోతల శీనయ్య, ఎస్ ఎస్ యాదవ్, చేబ్రోలు శ్రీధర్, ఎం.వెంకటేశ్ యాదవ్, పుచ్చకాయల రమేష్ యాదవ్, జి.శ్రీనివాసులు యాదవ్, పోతల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



మద్యం షాపులకు 83 దరఖాస్తులు

ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రొహిబిషన్ ఎక్సైజ్ పరిధిలోని మద్యం షాపులకు 83 దరఖాస్తులు అందినట్లు ఎక్సైజ్ సిఐ తన్నీరు లక్ష్మణ్స్వామి తెలిపారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం నాటికి ఉదయగిరిలో 11, దుత్తలూరు–37, సీతారాంపురం–15, మర్రిపాడులో మద్యం దుకాణాలకు 20 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 11వ తేదీ వరకు మద్యం షాపులకు దరఖాస్తు గడువును పొడిగించినట్లు ఆయన తెలిపారు. 12వ తేదీ 13వ తేదీలలో దరఖాస్తులు వెరిఫికేషన్ ఉంటుందన్నారు. 14వ తేదీన లాటరీ జరుగుతుం దన్నారు. 16వ తేదీన బ్రాందీ షాపులు ఓపెనింగ్లో ఉంటాయని ఆయన తెలిపారు.

IN THE COURT OF THE XI ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD
I.A.NO. 590 OF 2023
IN O.S.NO.340 OF 2016
BETWEEN:
M/S Sri Siva Infra Private Limited Registered Company
...Petitioner / plaintiff
AND
Mr. Yaragatupalli Radha Kumar Reddy & others
...Respondent/ Defendants
To,
1. Mr. Yaragatupalli Radha Kumar Reddy, S/o Y. Yogi Reddy, Aged : Major, Occ: Business,
2. Mrs. lalitha Vani W/o, Yaragatupalli Radha Kumar Reddy aged: Major, Occ: Business,
3. Krishna Chaitanyaa S/o Yaragatupalli Radha Kumar Reddy aged : Major, Occ: Business,
All above Nos. 1to 3 are R/o Flat No. 402, Chaitanya Sikhara Apartments, Adithyanagar, Nellore-524002, A.P.,
.... Respondents(1-3)
Sir/Madam,
Please take notice that the petitioner / plaintiff company herein has filed petition under s\Section 5 of Limitation act R/w Section 151 of C.P.C vide I.A. No. 590 of 2024 in O.S. No. 340 of 2016 against you above being Respondent No.1 to 3 in said application and same is posted on 30-10-2024 for your appearance and as such you are hedreby requested to be present either in person or through Advocate on the said date at 10.30 A.M., before the Hon/ble Court failing which the matter will proceedas per law.
(BY ORDER OF THE COURT)
M/S PRAMOD KUMAR KEDIA & ASSOCIATES ADVOCATES
#15-1-503/B/14, 1st Floor, Near Rajdhani Hotel, Ashok Market, Siddiamber Bazar, Hyderabad - 12, T.S. ✆ **7272877777**

ఇద్దరిపై కేసు నమోదు

ప్రజాశక్తి -వరికుంటపాడు

ప్రజా ప్రతినిధులపై అసభ్యకరంగా ప్రవర్తించిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రఘునాథ్ తెలియజేశారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని తోటల చెరువుపల్లిలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేసిన కేసులో గ్రామానికి చెందిన ఆకుల శేషును, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోషల్ మీడియాలో అసభ్య పదజాలంతో దూషించిన పిట్టల జయరాముపై మంగళవారం రాత్రి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రఘునాథ్ తెలిపారు.

టమోటా లారీ బోల్తా..

- 6గంటల పాటు జాతీయ రహదారిపై నిలిచిన రాకపోకలు

ప్రజాశక్తి-దగదర్తి

టమోటా లారీ బోల్తా పడడంతో 16వ నెంబర్ జాతీయ రహదారిపై సుమారు 6 గంటల పాటు ట్రాఫిక్ స్థంభించిన సంఘటన మంగళవారం వేకువజామున రెండు గంటలకు చోటు చేసుకుంది. వివరాల మేరకు అల్లూరు రోడ్డు ఓవర్ బ్రిడ్జి దిగుతున్న సమయంలో ముందుగా చెన్నయ్కు వెళుతున్న లారీ ఒక్కసారిగా స్లో అవ్వడంతో వెనుకనే కలకత్తా నుంచి నెల్లూరుకు వెళుతున్న లారీ మందు లారీని ఢీకొట్టడంతో దాని వెనకనే వస్తున్న టిప్పర్ ముందు లారీని గుద్దడంతో టిప్పర్ వెనుక వస్తున్న బొలోరా వ్యాన్ ఢీకొడంతో సుమారు రెండు గంటలసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. దాంతో వాహనదారులు చిన్న పిల్లలు వృద్ధులు ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న దగదర్తి ఎస్ఐ జంపానికుమార్ వెంటనే సంఘటన స్థలం చేరుకొని ప్రమాదంలో గాయపడిన వారిని దగ్గరుండి నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

సహాయక చర్యల్లో ఎస్ఐ

పంచాయతీ కార్యదర్శి బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-కలిగిరి

మం డలం లోని బిట్1 పంచాయతీ కార్యదర్శిగా రవిచంద్ర నూతనంగా బాధ్యతలను స్వీకరించారు. సచివాలయం సిబ్బంది సాధారణంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతం లో కావలి పట్టణంలో కార్యదర్శిగా పనిచేస్తు సాధారణ బదిలీలో కలిగిరికి రావడం జరిగిందని తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరణ సందర్భంగా కలిగిరి బిట్1 పరిధిలోని గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తన కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహిస్తానని తెలియజేశారు.

పౌష్టికాహారం అందజేస్తున్న దృశ్యం

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

మహా యోగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు పౌష్టికాహారాన్ని బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు పద్మజా మాట్లాడుతూ గర్భిణులు ప్రతిరోజూ క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. గర్భిణులు బలంగా ఉండేందుకు పాలు, గుడ్లు, ఆకు కూరల వంటివి తీసుకోవడం వల్ల తల్లితోపాటు బిడ్డ కూడా ఆరోగ్యకరంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు దొడ్ల కోదండరామిరెడ్డి, లోకేష్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలకు 182 దరఖాస్తులు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

బుచ్చిరెడ్డిపాలెం ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ పరిధిలోని బుచ్చి, సంగం, దగదర్తి మండలా లలో నూతనంగా ఏర్పాటు చేయనున్న మద్యం దుకాణాలకు 182 దరఖాస్తులు వచ్చినట్లు ఆశాఖ వలయాధికారి కె పి కిషోర్ బాబు బుధవారం తెలిపారు.తమ పరిధిలోని 14 దుకాణాలకు గాను ఆన్లైన్ విధానం ద్వారా 148, ఆఫ్లైన్ విధానం ద్వారా 34 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు దరఖాస్తుల స్వీకరణ గడువు తేదీన ఈనెల 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు పొడిగించినట్లు తెలిపారు

దోమల నివారణకు చర్యలు తీసుకోరూ..

ప్రజాశక్తి-వింజమూరు

వింజమూరులోని నడుమూరు వార్డు పరిసరాలలో దోమలు ఎక్కువగా ఉండడంతో నివారణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ మధ్య కురిసిన వర్షాలకు అన్ని ప్రాంతాల్లో దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, వాటి వలన అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది.ఈ దోమల నివారణ మురుగు కాలువలు శు భ్రం చేసి శానిటైజేషన్ చేయించాలి. కాలువల వెంబడి దోమలు పెరగకుండా మందులు పిచికారి చేయాలి. ప్రస్తుత సీజన్లో జ్వరాలు ఎక్కువగా ఉండడంతో ఈ దోమల వలన కొత్త రకాల వ్యాధులొచ్చే ప్రమా దం ఉంది. పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి మురుగు కాలువల వెంబడి దోమలు పెరగకుండా వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలందరూ కోరుతున్నారు.

అసత్య ఆరోపణలు మానుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు

మద్యం టెండర్లు ఎవరికైతే వస్తాయో వారికే మద్యం దుకాణాలు అని మంత్రి నారాయణ నిఖచ్చిగా చెప్పారని, అందుకు తానే సాక్ష్యమని టిడిపి నాయకులుడిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. మద్యం టెండర్లపై ఓ పత్రికలో ప్రచురితమైన కథనం పై ఆయన స్పందిస్తూ బుధవారం నగరంలోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతు నగరంలో ప్రభుత్వ మద్యం షాపులకు సంబంధించినటువంటి టెండర్లలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ నగరంలో సిండికేట్లను తయారుచేసి తన అనుచరులకు తన కార్యకర్తలకు ఇస్తున్నారని ఓ పత్రికలో జిల్లా వైసిపి అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడిన విషయాలు పచ్చి అబద్ధమని చెప్పారు. ఈ విషయానికి సంబంధించి మీడియా మిత్రులకు , జిల్లా ప్రజానీకానికి వాస్తవాలు తెలియజేసేందుకు ఈ మీడియా సమావేశం నిర్వహించామన్నారు. ప్రభుత్వం మద్యం టెండర్లు ఆహ్వానించిగా అనేకమంది మద్యం షాపుల కోసం టెండర్లు వేస్తున్న సమయంలో పార్టీ కోసం కష్టపడిన ప్రెసిడెంట్లు, వైస్ ప్రెసిడెంట్లు, నాయకులు, కార్యకర్తలు కొంతమంది మంత్రి దగ్గరకు వచ్చి మద్యం షాపుల్లో మాకు భాగాలు కావాలని కోరిన మాటలు వాస్తవ ఇప్పించండి అని చెప్పింది వాస్తవమే అన్నారు. ఆ సమయంలో తాను మంత్రి నారాయణ సమక్షంలో ఉన్నామన్నారు. ఆ సమయంలో మంత్రి నారాయణ ఒకటే మాట చెప్పారని, మద్యం

మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్

షాపుల కోసం సిఫారసులు చేయనని, అందుకు తాను అంగీకరించనని చెప్పారన్నారు. ఒక్క మద్యం దుకాణాలకు సంబంధించిన విషయంలోనే కాదని, నగరంలో పరిధిలో ఏ ఒక్క వ్యాపారస్తుల్ని పిలిచి మాతో తిరిగే నాయకులకు గాని కార్యకర్తలు గాని భాగాలు ఇవ్వమని నేను చెప్పనని నిర్మొహమాటంగా చెప్పారు. ఇదే విషయాన్ని అనేకమార్లు టెలికాన్ఫరెన్స్ లో కూడా మంత్రి నారాయణ చెప్పారని గుర్తు చేశారు. పోలింగ్ అయినా పక్క రోజే మంత్రి నారాయణ తన కుటుంబ సంపాదనలో నాకోసం నా కుటుంబం కోసం కష్టపడిన నాయకులకు కార్యకర్తలకు ప్రతి సంవత్సరం రూ.10కోట్ల వెచ్చిస్తానని హామీ ఇచ్చిన గొప్ప నాయకుడు నారాయణ అన్నారు. మంత్రి నారాయణ నాయకులు కార్యకర్తలతో మాట్లాడి మీరు పోయి అప్లికేషన్లు వేసుకొని టెండర్లలో షాపులు వస్తే వ్యాపారం చేసుకోండన్నారు. ఒకవేళ టెండర్లు రాకపోతే వ్యాపారస్తుల్ని భయభ్రాంతులకు గురి చేయొద్దని సూచనలు చేశారన్నారు. మంత్రి నారాయణ తనుద్దేశించి మాట్లాడుతూ రూప్ నువ్వేమన్నా పోరపాటు చేస్తావేమో ఎవరినైనా బెదిరిస్తావేమో గతంలో నువ్వు ఈ విధంగా చేస్తావని నేను అనేక దగ్గర విన్న, నా దగ్గర నీ గురించి చాలామంది చెప్పారు. నా దగ్గర అలాంటివి కుదరవని నేరుగా తనకే చెప్పారన్నారు. మంత్రి నారాయణ టెలికాన్ఫరెన్స్లో 3000 మంది నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటారని చెప్పారే తప్ప మద్యం దుకాణాలు వారికి ఇస్తానని చెప్పలేదన్నారు. ఇప్పటికే మద్యం దుకాణాల టెండర్ల విషయంలో 400 వందల అప్లికేషన్లు వచ్చాయని అన్నారు. ఇది ఏ విధంగా సిండికేట్ అవుతుందో నాకైతే అర్థం కావట్లేదు అన్నారు. నారాయణ మంత్రి అయినా4 నెల్లో కార్యకర్తల కోసం అనేక కార్యక్రమాలు చేశారన్నారు. తన కుటుంబ సంపదలో నుంచి కార్యకర్తలకు అనేక సందర్భాల్లో సహాయ సహకారాలు అందించారన్నారు. మంత్రి నారాయణ దృష్టిలో రూప్ కుమార్ యాదవ్ అయినా స్థానిక కార్పొరేటర్లైన నాయకులైన అందరూ ఒక్కటేన న్నారు. మంత్రి కోసం శక్తి వంచన లేకుండా పనిచేసిన ప్రతి ఒక్క నాయకుడికి, కార్యకర్తకి కచ్చితంగా ఆయన సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. మంత్రి నారాయణ ఎక్కడ కూడా అక్రమాలకు తావు లేకుండా పనిచేస్తున్నారని అన్నారు. మీడియా మిత్రుల సమక్షంలో జిల్లా ప్రజానీకానికి ప్రభుత్వ రంగా అందించేటువంటి సంక్షేమ కార్యక్ర మాలు కాకుండా మంత్రి నారాయణ వ్యక్తిగతంగా ఆయన కుటుంబ సంపాదనలో భాగంగా ప్రతి సంవత్సరం 10 కోట్ల రూపాయలు నాయకులు కార్యకర్తలు సంక్షేమం కోసం ఉపయోగిస్తానని అన్నారు. మంత్రి నారాయణ ఒక మాట చెప్తే ఏ విధంగా చేస్తారో నాకే కాదు నగరంలో ఉన్నటువంటి ప్రజానీకానికి అందరికీ తెలుసు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు దార్ల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు దేవరకొండ సుజాత అశోక్, అస్మా మైనుద్దీన్, గోగుల నాగరాజు, నాయకులు నిశ్చల్ కుమార్ రెడ్డి, అల్లంపాటి జనార్దన్ రెడ్డి, ఊటుకూరు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూములకు వేలం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని సౌత్ ఆములూరు గ్రామంలో బుధవారం నెల్లూరు శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం భూముల సాగుబడి హక్కుల బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. మొత్తం విస్తీర్ణం 151 ఎకరాలు 29 సెంట్లకు గాను 133 ఎకరాల 19 సెంట్లు కౌలు దారులు పాటలు పాడారు. మిగిలిన విస్తీర్ణం రెండు బిట్లు పాడేందుకు పాటదారులు రాకపోవడంతో వాయిదా వేసినట్లు దేవస్థానం కార్యనిర్వహ ణాధికారి శ్రీనివాసులరెడ్డి తెలిపారు. ఈ వేలం పాటల ద్వారా మొత్తం రూ.17 లక్షల 45 వేల రెండు వందల రూపాయలు వచ్చినట్లు ఇఒ తెలిపారు. రైతుల సహకారంతో వేలం పాటలు సజావుగా నిర్వహించినట్లు తెలిపారు. మాజీ సర్పంచ్ చావా కోటయ్య నాయుడు మాట్లాడుతూ గ్రామంలో అందరూ సమైక్యంగా వ్యవహ రించి ఏ లాంటి వివాదాలు లేకుండా ఇఒ సహకారంతో వేలం పాటలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ వేలంపాటలలో దేవాదాయ శాఖ సీనియర్ అసిస్టెంట్ మహేష్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ సుధీర్, దామోదరం, పాటదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

పలుచోట్ల పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని కోదూరు -బిట్ 1, 2 గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా వ్యవసా యాన్ని లాభసాటిగా మార్చుకునే దుకు రబీకి సమాయత్తమయ్యే రైతులకు వ్యవసాయాధికారిణి వివి శిరీష రాణి సూచనలిచ్చారు. రైతులు విత్తనశుద్ధి విధిగా చేయాలని తెలిపారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించి, సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు వాడకంపై అవగాహన కల్పించారు. రబీ కాలానికి అనువైన వరి రకాలపై అవగాహన కల్పిం చారు. రైతులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహా యకులు ఆర్. దయానా, కె.శశి, ప్రజా ప్రతినిధులు, రైతులు, వివిఎ వై.సుప్రియ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు

సమగ్ర వ్యవసాయ పద్ధతి లో వరి సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారిణి శ్రీలక్ష్మి చెప్పారు. ఆమె బుధవారం మండలంలోని కమ్మ పాలెం, రేగడి చెలిక గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. రైతులకు ఆమె తగు సూచనలు, సలహాలి చ్చారు. వరి రకం బిపిటి 52 04 కేఎన్ఎం 16 36 విత్తనాలు అందు బాటులో ఉన్నాయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ విశ్వనాధికారి అనూష, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ సుజిత్, నవీన్ కుమార్, వెటర్నరీ అసిస్టెంట్ రామకృష్ణ రైతులు పాల్గొన్నారు.

సర్పంచులకు శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-విడవలూరు

మండలంలోని 15 పంచాయతీల సర్పంచులు, వార్డు మెంబర్లకు శిక్షణ తరగతులు బుధవారం ఎంపీడీఓ నగేష్ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో మొదటగా మహాత్మా గాంధీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రారంభించారు. అనంతరం మండలంలోని 15 పంచాయతీలకు సంబంధించిన పంచా యతీ కార్యదర్శులు, సర్పంచులు, ఉపసర్పం చులు వార్డు మెంబర్లకు అభివృద్ధి కార్యక్ర మాలు తెలియజేయడం జరిగింది. ప్రతి పంచాయతీలో సమస్యలు లేకుండా పారిశు ధ్యం, మంచినీరు ఏర్పాట్లను చేయాల న్నారు. కార్యక్రమంలో గ్రామంలోని ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

నెల్లూరు జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటైన బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడ గ్రామంలో పినాకిని నది తీరాన వెలసి ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి అమ్మవారి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు బుధవారం సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఈవో ఆర్య భూమి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. కామాక్షితాయి అమ్మవారిని సరస్వతి దేవి అలంకారంలో చూసేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. యానాదయ్య శర్మ సరస్వతీ దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బందితోపాటు భక్తులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వింజమూరు

వింజమూరు కొండపై వెలసి ఉన్న వింజ పరమేశ్వరి ఆలయంలో దసరా ఉత్సవాల సందర్భంగా బుధవారం అమ్మవారు సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు ఉదయం నుంచి అమ్మవారి గుడి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహించారు.పూజా కార్యక్రమ అనంతరం ఉభయ దాతలకు భక్తులందరికీ తీర్థ ప్రసాదాల వినియోగించారు. అనంతరం అమ్మవారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. ముందుగా ఉభయ దాతలు మేళతాళాలతో మంగళ వాయిద్యాలతో బాణా సంచాలు కాల్చుకుంటూ అమ్మవారి సన్నిధికి ప్రత్యేక పూలమాలలు తీసుకువెళ్లారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేక పూలాంకరణ నిర్వహిం చారు. . సాంస్కృతి కార్యక్రమంలో భాగంగా కోలా టాలు, భజనలు నిర్వహించారు.కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు

మండల కేంద్రంలోని అంకమ్మ గుడిసెంటర్లో దేవి శరన్నవరాత్రులు దసరా చాలా ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారు ప్రతిరోజూ ఒక్కొక్క అలంకరణలో ప్రజలకు దర్శనమిస్తూ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. విడవలూరుసెంటర్లు బుధవారం అంకమ్మ తల్లి ఆరవ రోజున భక్తులకు సంతాన తల్లిగా దర్శనం ఇచ్చారు. అమ్మవారికి వేద పండితులు పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో దసరా ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని సౌత్ ఆములూరు గ్రామంలో వెలసివున్న శక్తి స్వరూపిణి శ్రీ అములూరమ్మ ఆలయంలో దసరా సందర్భంగా దేవి శరన్నవ రాత్రుల వే డుకలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఆలయానికి ఎంతో ప్రత్యేకత ఉంది. 1860–1870 సంవత్సరాల మధ్య కాలంలో ఈ ఆలయం నిర్మించినట్లు చరి త్ర చెబుతోంది. 2020 సంవత్సరం ఫిబ్రవరి 14వ తేదీన శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి, శంకర విజయేంద్ర స్వామి ఆధ్వర్యంలో నూతన ప్రతిష్ఠ నిర్వహిం చడం జరిగింది. దాతలు, భక్తుల సహకారంతో వేడుకలు వైభవంగా కొనసాగుతున్నాయి. బుధ వారం సరస్వతిదేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు, ఈ వేడుకల్లో భాగంగా ఆ లమ కుటుంబీకులు ఉభయకర్తలుగా వ్యవహరిం చారు. కుంకుమ పూజ, విశిష్ట పూజ అలం కారా లలో వైభవంగా ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర మాజీ డెయిరీ చైర్మన్ చిల్లకూరు సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.